1961
జనవరి, 27

## ది పయనీర్ మోటార్స్ (ప్రైవేట్) లిమిటెడ్

## వర్సెస్

## ది మున్సిపల్ కౌన్సిల్, నాగర్ కోయిల్

## (మరియు సంబంధిత అప్పీళ్లు)

## (జె.ఎల్.కపూర్, ఎం.హిదాయతుల్లా మరియు జె.సి.షా, న్యాయమూర్తులు)

వృత్తి పన్ను – పన్ను విధించుటకు ముందు తప్పనిసరిగా సమయము కేటాయించుట – దాని సహేతుకత – పురపాలక సంఘము యొక్క కార్య నిర్వాహక అధికారము, ఏదైనా కమీషనరు అట్టి కార్యక్రమములు చేపట్టుటకు అధికారము కలదా – "వృత్తి" అను పదము యొక్క నిర్వచనము – ట్రావెంకోర్ జిల్లా పురపాలక సంఘ చట్టము, III6 (XXIII చట్టం, మలయాళ సంవత్సరము III6) సెక్షన్లు 16, 78, 91).

ట్రావెంకోర్ జిల్లా పురపాలక సంఘ చట్టము ( XXIII చట్టము మలయాళ సంవత్సరము 1116) క్రింద ప్రతివాదికి "వృత్తి" పన్ను విధించుటకు అధికారము కలదా, మిగతా విషయములతో పాటుగా ఈ క్రింది ఆధారములపై సవాలు చేయుట జరిగింది (1) దానికి అవసరం అయిన ప్రకటనలు పురపాలక సంఘము ద్వారా కాకుండా, దాని కమీషనరు చేత ప్రకటింపబడింది (2) ఆక్షేపణలు నివేదించుటకు సమర్పించుటకు, పన్ను విధించుట గూర్చి, ముప్పై రోజుల సమయం సరిపోయినది కాదు, చట్టము "ఒక మాసమునకు తగ్గకుండా" సమయము కేటాయించాలని సూచిస్తున్నది (3) మరియు ఇది తప్పనిసరి అని సెక్షన్ 78 యొక్క చట్టములోని నిబంధనలో భాగంగా చెప్పబడింది.

తీర్పు:

సెక్షన్ 16, కమీషనరు పురపాలక సంఘము యొక్క తీర్మానములను అమలు పరిచే కార్య నిర్వాహక అధికారిగా, పురపాలక సంఘము చే అధీకృతుడై, పురపాలక సంఘ తీర్మానములను నిర్వహించుటకు కార్యనిర్వాహక విధులను కలిగి ఉన్నాడు.

సెక్షన్ 78 చట్ట నిబంధనలోని "ఒక మాస వ్యవధికన్నా తగ్గకూడని" అన్న పదాలు , మొదటి మరియు చివరి రోజు యొక్క మాసాన్ని వదిలిన , ఒక మాస కాలము , అన్న అవసరము అంతరంగికంగా సూచిస్తుంది. "సహేతుక సమయము"అన పదాల ఉపయోగము , "ఒక మాసము కన్నా తక్కు సమయము కాకుండా" అని ఉపయోగించుట వలన , "సహేతుక సమయాన్ని" తప్పక ఇవ్వాలని సూచిస్తున్నది. ఈ వాజ్యములోని వాస్తవాల దృష్ట్యా , కేటాయించబడిన సమయము సహేతుకమైనదని, మరియు , తరువాత భాగంలో సూచించినట్లుగా చట్ట నిబంధనలను పూరిగా అనుసరించడమైనదని చెప్పవచ్చు.

ఆదాయపు పన్ను కమీషనరు వర్సెస్ ఇక్బాల్ & కంపెనీ (1945(13) ITR 154) మరియు థాంప్సన్ వర్సెస్ స్టింప్సన్ (1960(3) All . E.R.500, విశదీకరింపబడ్డాయి.

కడప పురపాలక సంఘము వర్సెస్ మద్రాసు మరియు దక్షిణ మధ్య రైల్వే లిమిటెడ్ (1929) I.L.R. 52 మ్యాడ్.779 ) ; ది బారో మునిసిపాలిటీ ఆఫ్ అమల్ నర్ ప్రతాప్ స్పిన్నింగ్ మరియు వీవింగ్ అండ్ మానుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ , అమల్ నర్ I.L.R. (1952) బొంబాయి 918) మరియు కాలు కరీం వర్సెస్ మునిసిపాలిటీ ఆఫ్ బ్రోచ్ (1927) I.L.R. 51 బొంబాయి 764 కేసుల గూర్చి ప్రస్తావించబడింది.

సెక్షన్ 81 లో సూచింపబడిన "వృత్తి" అన్న పదము "వ్యాపారాన్ని" కూడా సూచిస్తుంది.

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నెం.499 నుండి 502/1958.

పూర్వపు ట్రావెన్కోర్ , కొచ్చిన్ హైకోర్టు A.S. నెం.94,95,96 మరియు 156/1952 లో జులై 13, 1956 నాడు ప్రకటించబడిన తీర్పు మరియు డిక్రీ నుండి ఈ అప్పీళ్లు దాఖలు చేయబడ్డాయి.

అప్పీలుదారుల తరపున: జి.ఎస్.సాధక్ (CA నెం.499 నుండి 501/1958)
పి.జార్జ్ మరియు ఎం.ఆర్.కృష్ణ పిళ్లై (CA నెం.502/1958)

ప్రతివాదుల తరపున: టి.ఎన్.సుబ్రమణ్య అయ్యర్ మరియు ఆర్.గణపతి అయ్యర్ మరియు
జి.గోపాలకృష్ణన్

న్యాయస్థానము యొక్క తీర్పు జనవరి 26 , 1961 నాడు న్యాయమూర్తి శ్రీ కపూర్ చే ప్రకటింపబడింది.

ఈ నాలుగు అప్పీళ్లు పూర్వపు ట్రావెంకోర్ మరియు కొచ్చిన్ హైకోర్టు యొక్క తీర్పులకు వ్యతిరేకముగా సమర్పింపబడినవి. ఈ అప్పీళ్లలో , సంబంధిత దావాలోని దావా వేసిన వ్యక్తులందరు (Plaintiffs) అందరు అప్పీలుదారులు , మరియు దావాలోని ప్రతివాదులు అందరు ఇక్కడ ప్రతివాదులే. ఈ అన్ని వ్యాజ్యాల యందు చట్టానికి సంబంధించిన , ఉమ్మడి ప్రశ్న కలిగియున్నందువలన, వీటన్నిటికి, ఒక ఉమ్మడి తీర్పు ద్వారా పరిష్కరించుటకు వీలు అవుతున్నది.

ఈ వ్యాజ్యాలయొక్క వాస్తవాలు ఏమంటే , సెప్టెంబరు 9 , 1943 నాడు , ట్రావెంకోర్ జిల్లా పురపాలక సంఘ చట్టము ( XXIII చట్టము , మలయాళ సంవత్సరము 1116) యొక్క సెక్షన్ 78 క్రింద, నాగర్ కోయిల్ పురపాలక సంఘము , ఇచట ప్రతివాది , ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీని ద్వారా, అనుసూచికలో స్పష్టంగా నిర్దేశించిన విధంగా వృత్తి పన్ను విధించుటకు తీర్మానించుట జరిగింది. ఇది ప్రతివాది యొక్క కమీషనరుగారి పేరుపైన , సెప్టెంబరు 26 , 1943 నాటి ప్రభుత్వము యొక్క రాజపత్రము నందు పకటించుట జరిగింది. ఈ రాజపత్రమునందు, ఈ విధంగా చెప్పబడింది.

> "ఈ ప్రతిపాదనలకు అభ్యంతరము కలిగిన పురపాలక సంఘ పట్టణ పరిధిలో నివసించే, నివాసితులందరు , తమయొక్క ఆక్షేపణలు , అభ్యంతరాలను , ప్రభుత్వము యొక్క రాజపత్రములో ఈ ప్రకటన, జారీ చేయబడిన తేదీనుండి ముప్పై దినములలోగా తమయొక్క అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా ఈ కార్యాలయములో సమర్పించవలసినదిగా కోరడమైనది."

ఈ ప్రకటన స్థానిక వార్తా పత్రిక "అభిమాని" యందు కూడా ప్రకటింపబడింది. అప్పీలుదారుల ద్వారా కానీ, మరియే ఇతరుల వల్ల కానీ , తమ యొక్క వ్యతిరేకతగాని , ఆక్షేపణలు గాని , హక్కుగా ప్రతిపాదించుటగాని, ఆక్షేపించుటగాని , ఈ పన్ను విధించుట గూర్చి లేవదీయబడలేదు , జనవరి 12 , 1944 నాడు , చట్టము యొక్క సెక్షన్ 79 ప్రకారము (మలయాళ సంవత్సరము 1119) యొక్క రెండవ అర్ధ సంవత్సరము నుండి ఈ వృత్తి పన్ను చెల్లించుట అమలుపరచుటకు తీర్మానము ఆమోదించటమైనది. కొత్తార్ చెట్టి నినార్ దేశికవినాయగ స్వామి అనే ధర్మనిధి , ఈ పన్ను యొక్క చట్టబద్ధతను సవాలు చేస్తూ ఫిబ్రవరి 10 , 1946 నాడు ఒక వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. ఇచట ప్రస్తుతము సూచించినట్లుగా మిగతా ఆరోపణలతో పాటు , ఏవైతే మిగతా వ్యాజ్యాలలో ఉమ్మడిగా ప్రస్తావించబడ్డాయో, ఈ ధర్మనిధి , చట్టములో నిర్వచింపబడిన విధంగా ఎలాంటి "వృత్తిని" లేదా "వ్యాపారాన్ని" నడుపుట లేదని , అది ఒక పవిత్రమైన ధర్మనిధి అని , కానీ అది ఏ విధమైన "వృత్తిని"

అనుసరించుట లేదని వాదించింది.  ఈ దావా మున్సిఫ్ చే విచారింపబడి డిక్రీ చేయబడింది. ఈ డిక్రీకి వ్యతిరేకంగా జిల్లా న్యాయాధికారి ముందు ఒక అప్పీలు దాఖలు చేయబడింది.

మూడు ప్రైవేట్ కంపెనీలు ఈ పన్ను విధింపును సవాలు చేస్తూ సివిల్ అప్పీల్ నెం.499 నుండి 501, ఇచ్చటి మూడు ఇతర అప్పీళ్లను , దాఖలు చేసినాయి. వ్యాపారాన్ని కొనసాగించే ఈ మూడు కంపెనీలు ఈ మూడు అప్పీళ్లను దాఖలు చేసినవి. ఈ దావాలయందు, ఈ క్రింద సూచించిన విధంగా, సెక్షన్ 78 చట్ట నిబంధనలలో సూచించినట్లుగా , దానికి అనుగుణంగా ఏ తీర్మానము ప్రకటింపబడలేదని, మరియు (1) అది ప్రతివాది పురపాలక సంఘము ద్వారా కాకుండా , దాని కమీషనరు ద్వారా ప్రకటింపబడిందని (2) ఏ వార్తాపత్రిక యందు , ఈ ప్రకటన ప్రదర్శితమయ్యిందో, అది సంఘం ద్వారా ఎనిక చేయబడలేదని ; (3) ప్రకటనందు సూచింపబడిన సమయము సంఘము దారా నిర్ణయింపబడలేదని ; కానీ అది కమీషనరు ద్వారా చేయబడిందని ; మరియు (4) ప్రకటనలో సూచింపబడిన విధంగా “30 రోజుల లోపు” నిర్దేశించింది , సంఘము ద్వారా నిర్ధారించబడలేదని మరియు ఇది చట్టానికి అనుగుణంగా లేదని ఆరోపించినారు. ప్రతివాది అయిన పురపాలక సంఘము ఈ ఆరోపణలే కాకుండా , ఇకా లేవనెత్తిన ఇతర వాదనాంశాలను నిజం కాదని త్రోసి పుచ్చి , ఖండించినప్పటికి, ఆ దావాలన్నియు డిక్రీ చేయబడ్డాయి. దావా నుండి , ధర్మనిధి ( Trust) చేత చేయబడిన అప్పీలు , వాదికి అనుకూలంగా తీర్మానించబడింది. దాని ఫలితంగా , అన్నీ దావాలు మరియు అప్పీళ్లు పురపాలక సంఘానికి ప్రతివాదికి , వ్యతిరేకంగా తీర్మానించబడ్డాయి అని. అది ఈ నాలుగు అప్పీళ్లను , హైకోర్టుకు నివేదించింది. వేర్వేరు వాదుల యొక్క దావాలు కొట్టివేయబడి , వారి యొక్క డిక్రీలు అన్నియు వెనుకకు మళ్లించబడ్డాయి. అట్టి తీర్పులు మరియు డిక్రీలకు వ్యతిరేకంగా , వాదులు, ఈ వివిధ దావాలయందు గల వాదులు , ఈ నాలుగు అప్పీళ్లను నివేదించినారు. క్రింది న్యాయస్థానమునందు వాదులే, ఇచట అప్పీలుదారులు .

సివిల్ అప్పీల్ నెం.499 నుండి 501 అప్పీలుదారుల తరపున న్యాయవాది ఈ రెండు వాడనాంశాలను లేవనెత్తినారు. (1) ప్రకటన , సంఘము ద్వారా చేయబడలేదు , (2) ప్రకటన నందు ఇచ్చిన సమయము “30 దినముల లోపు” అన్నది చట్టము ప్రకారము ఇవ్వబడలేదు మరియు సెక్షన్ 79 ప్రకారము చేయబడిన తీర్మానమునకు ముందుగా ఉన్నాయి. అందువలన అది అధికారాతీతమయినది, కావున పన్ను విధించుట చట్ట వ్యతిరేకమైన చర్య. కాబట్టి, చట్టమునందు గల, వివిధ నిబంధనలను , వాది వాదనలను ఆలకించుటకు ముందుగా పరిశీలించుట అవసరమై యున్నది.

చట్టములో VI అధ్యాయము పన్ను విధింపు చర్య మరియు ఆదాయాన్ని గూర్చి వ్యవహరిస్తుంది. సెక్షన్ 77 పురపాలక సంఘము ఏయే రకములైన పన్నులను విధించగలదో వాటిని పేర్కొంటుంది. సెక్షన్ 78 పన్ను విధించుటకు అనుసరించవలసిన పద్ధతులను గూర్చి తెలుపుతుంది. అది ఈ క్రింది విధంగా ఉదహరించవచ్చును:

"సెక్షన్ 78. పురపాలక సంఘము రహదారి పన్నుకాని వేరే పన్నులను కాని విధించుటకు నిర్ణయించే తీర్మానాన్ని తెలుపుతుంది. పురపాలక సంఘము ఏదైనా పన్ను విధింపును గురించిగాని రహదారి పన్ను గురించిగాని ఒక తీర్మానాన్ని నిర్ణయించినట్లయిన, అది అట్టి పన్నుకాని లేదా రహదారి పన్ను గాని ఎంత మొత్తంగా విధించాలి మరియు ఏ తేదీన ఆ పన్ను విధించాలో తప్పక పేర్కొనాలి.

మొదటిసారి పన్నుగాని రహదారి పన్ను గాని విధించుటకు ముందు లేదా ప్రస్తుతము వున్న పన్ను గాని రహదారి పన్ను గాని పెంచుటకు తీర్మానాన్ని పెంచుటకు తీర్మానాన్ని ఆమోదించుటకు ముందు, సంఘము అట్టి నోటీసును పభుత్వ రాజపత్రమునందు మరియు కనీసము ఒక మళయాళము లేదా తమిళ పత్రిక , ఏదైతే పురపాలక సంఘ పరిధిలో పంపిణీ జరుగుతుందో , దాని యొక్క ఉద్దేశ్యాన్ని గురించి ఒక ప్రకటన చేయాలి. మరియు వారి యొక్క ఆక్షేపణలు / అభ్యంతరములు తెలుపుటకు ఒక సహేతుక సమయము ఒక నెలకు తక్కువ కాకుండా సమయము ఇవ్వాలి. అట్టి ఆక్షేపణలు / అభ్యంతరాలు , ఏవైతే ఆ సమయమునందు స్వీకరించబడ్డవో , అవి పరిశీలించాలి.

అట్లు సెక్షన్ 78 లో చూపబడిన విధంగా , వివిధ దశలను అనుసరించిన అనంతరము , పురపాలక సంఘం , సెక్షన్ 79 ప్రకారము తాను ప్రతిపాదించిన పన్నులను గురించిన తీర్మానాలను ఆమోదించాలి.

"సెక్షన్ 79 ఈ క్రింది విధంగా సూచిస్తుంది. క్రొత్త పన్నులు లేదా రహదారి పన్నులకు సంబంధించిన ప్రకటన: సెక్షన్ 78 లోని నియమ నిబంధనలకు లోబడి పురపాలక సంఘము మొదటిసారి గాని లేక ఒక క్రొత్త మొత్తానికిగాని విధించతలంచినప్పుడు, దాని కార్యనిర్వహణ అధికారి వెంటనే అట్టి నిర్ణయము ఏ తేదీనుండి ఏ రేటు ప్రకారము మరియు ఎంత కాలానికి అది అమలులో ఉంటుందో, దేనికోసము ఆ పన్నుగాని రహదారి పన్నుగాని విధించబడుతుందో అట్టి ప్రకటనను మా ప్రభుత్వ రాజపత్రమునందు ప్రకటించి మరియు దండోరా ద్వారా తెలియచేయాలి.

సెక్షన్ 16 నందు పురపాలక సంఘము యొక్క కమీషనరు , వారి యొక్క కార్య నిర్వాహక విధుల గురించి తెలుపబడినవి. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

సెక్షన్ 16: కార్య నిర్వహణ అధికారి యొక్క విధులు:

a) సంఘము యొక్క తీర్మానములను అమలుపరచుట;
b) ఒక నియమిత కాలమందు సంఘమునందు ఆమోదింపబడిన తీర్మానములను అమలు చేయుటయందు జరిగిన ప్రగతి , సంఘము నిర్దేశించినట్లుగా పన్నుల వసూలునందు జరిగిన ప్రగతి గురించి, ఒక నివేదికను సంఘానికి నివేదించుట;
c) ఈ చట్ట ప్రకారము కార్య నిర్వహణ అధికారియందు ప్రత్యేకముగా ప్రధానము చేయబడిన అధికారము ప్రకారము అన్ని విధులను నిర్వర్తించుట ; మరియు ముందు ముందు స్పష్టమైన అనుమతులకు లోబడి , మరియు సంఘము యొక్క ఆమోదమునకు లోబడి , మరియు యికముందు విధించబడే హద్దులు పరిమితులు మరియు షరతులకు లోబడి , చట్ట నిబంధనలు అమలు పరచుటకు , చట్టము యొక్క ఉద్దేశ్యమును పూర్తి చేయుటకు , కార్య నిర్వాహక అధికారము అమలు పరుచుటకు నేరుగా బాధ్యుడు అయి ఉన్నాడు.

సెక్షన్ 16 , ఏదైతే కార్యనిర్వాహక అధికారి యొక్క అధికారాన్ని సూచిస్తుందో , అది అప్పీలుదారు యొక్క వాదనను బలపరుచదు, ఎందుకంటే కార్యనిర్వాహక అధికారి సంఘము యొక్క తీర్మానాలను అమలుపరచాలి. చట్టము ద్వారా నిర్దిష్టంగా కార్యనిర్వాహక అధికారిపై విధించబడిన విధులను నిర్వర్తించాలి; కార్య నిర్వాహక అధికారాన్ని నియోగించి నిబంధనలు అమలు పరచాలి , మరియు చట్టము మరొక విధంగా సూచిస్తే తప్ప , అతను కొన్ని సందర్భాలల్లో కొన్ని పనులు ఆమోదము లేకుండా కూడా నిర్వర్తించవచ్చు.

మా ముందు ప్రధానంగా లేవనెత్తబడిన ఏకైక ప్రశ్న ఏమంటే "ముప్పై దినముల లోపు" అని సమయాన్ని సూచిస్తూ ఈయబడిన ప్రకటన చట్టము యొక్క నియమాలను సంతృప్తి పరుస్తుందా? ఒక వేళ అట్లు కానట్లయితే , సమయాన్ని పేర్కొనుట , ఒక తప్పనిసరి అవసరమా ? దీనియొక్క భంగపరచడము పన్ను విధించుటను చట్ట విరుద్ధము చేస్తుందా?

సెక్షన్ 78 యొక్క మొదటి నిబంధనలో పదాలు , అభ్యంతరములు/ఆక్షేపణలు స్పష్టమైన ఒక నెల సమయమునందు నివేదించవలసినదిగా చెప్తుతుంది; కానీ "30 రోజులలోపు" అన్నది స్పష్టమైన ఒక మాసము సమయము కాదు. కాబటి ఈ సెక్షనులోని నియమాలను అనుసరించినట్లు కాదు. అతని వాదనకు సమర్ధవంతంగా అతను సమయము గురించిన నియమము ఖచ్చితమైన అవసరమని మరియి ఈ నిబంధనలో ఉపయోగించిన పదాలు (1) "తీర్మానము ఆమోదించుటకు ముందు" (2) "తప్పక ప్రచురించాలి" మరియు (3) అభ్యంతరములు/ఆక్షేపణలు సమర్పించుటకు "ఒక నెలకు తక్కువ కాకుండా" అనే సహేతుకమైన సమయాన్ని నిర్ణయించాలి. ఈ వాదన యొక్క అర్ధమేమంటే, ఈ పదాలు ఎక్కడైతే వాడబడినావో , దాని యొక్క ప్రభావము "అది తప్పనిసరి అవసరమని" మరియు "అది సూచన మాత్రము" కాదని తెలియచేస్తున్నది. "ముందు" మరియు "తప్పకుండా" అను పదాలు , అవి నిబంధనలో , పురపాలక సంఘము సెక్షన్ 79 ప్రకారము తీర్మానము ఆమోదము చేయుటకు ముందు పాటించవలసిన షరతులు ; మరియు ఆ పదాలు "ఒక మాసముకన్న తక్కువ కాకుండా" అన్న పదాలతోపాటుగా చదివినప్పుడు , అది సెక్షను యొక్క తప్పనిసరి స్వభావమని సూచిస్తుంది. ఈ సందర్భములో చాలా ఎక్కువ తీర్పులపై న్యాయవాది ఆధారపడ్డాడు. ఇదియే కాకుండా , సెక్షన్ 78 మరియు 79 గురించి నొక్కి వక్కాణిస్తూ , పన్ను చెల్లింపుదారుల బాధ్యత చట్టబద్ధంగా పన్ను విధించిన తరువాతనే ఉత్పన్నమవుతుందని, మరియు అట్టి నియమాలను పాటించుట చాలా ఖచ్చితమైన అవసరమని పేర్కొన్నాడు. ఇచట ఆధారపడ్డ కేసులన్నిటి గురించి చర్చించవలసిన అవసరము లేదు.

"ఒక మాసము కన్నా తక్కువ కాని" అన్న పదాలు , ఒక స్పష్టమైన నెల రోజుల సమయాన్ని ఇవ్వటము అవసరమని , మరియు , అందు ఆ నెలయొక్క మొదటి మరియు చివరి రోజును మినహాయించాలి మాక్స్ వెల్ గారి "శాసనముల యొక్క అన్వయింపు" అను పుస్తకమునందు ఉపయోగించిన భాషను బట్టి , ఈ విధంగా చెప్పవచ్చు. చట్టాల వివరణపై మాక్స్ వెల్ ఉపయోగించే భాషలో చెప్పాలంటే, 10వ ఎడిషన్, p. 351:–

"ఎప్పుడైతే" , "కంటే తక్కువ కాకుండా" , చాలా రోజులు మధ్యలో వచ్చినట్లయితే , లెక్కించుటయందు ఆ రెండు చివరి రోజులు తీసివేయబడాలి.

ప్రస్తుత దావాయందు అట్లు చేసినట్లుగా కనిపించుటలేదు. కానీ , నియమం యొక్క ఈ భాగము , ఖచ్చితమైన నియమమా అని నిర్ణయించుటకు ఈ నియమాన్ని చట్టబద్ధత చేయుటకు అవసరమైన లక్ష్యాన్ని పరిశీలించుట అవసరమై యున్నది. సెక్షన్ 78 ప్రకారము కొత్త పన్నులను విధించుటకు పద్ధతి, ఒక తీర్మానమును ఆమోదించుట ద్వారా చేయవలసి ఉన్నది. కానీ దానియందు గల నిబంధన ప్రకారము, తీర్మానము ఆమోదించుటకు ముందు , దాని గురించిన ఒక నోటీసును అధికార రాజపత్రమునందు మరియు ఒక మలయాళ మరియు తమిళ వార్తా పత్రిక యందు ఆ పురపాలక సంఘ పరిధి యందు పంపిణీకల వాటియందు ప్రచురించవలసి యున్నది. అప్పుడు అభ్యంతరములు / ఆక్షేపణలను ఆహ్వానించుటకు ఇవ్వవలసిన సమయం గురించిన ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దీని కొరకు, అనుబంధ నియమము ప్రకారము, సహేతుకంగా ఒక మాసమునకు తక్కువగాని సమయాన్ని ఇవ్వవలసిన అవసరము ఉంది. ఈ నిబంధన యొక్క లక్ష్యము సహేతుకమైన సమయాన్ని, మరియు అవకాశాన్ని ఇవ్వడంకోసం ఇవ్వబడింది మరియు ఈ సమయ ఒక మాసంగా ఉపదేశించబడింది. "సహేతుకమైన సమయము" అన్న పదాలు "ఒక మాసము కన్నా తక్కువ కాకుండా" అన్న పదాలముందు ఉపయోగించుట ప్రాధాన్యత సంతరించుకుంటున్నది. ఒకవేళ అభ్యంతరాలు / ఆక్షేపణలు కోరుటకు తృప్తికరమైన సమయము కేటాయించినట్లయితే , అది నియమ అనుబంధానికి కొంచెము తక్కువ అయినా , అది శాసనము యొక్క లక్ష్యాన్ని సమకూరుస్తుంది. ఈ సందర్భమునందు, సమయానికి సంబంధించిన నియమము సూచనాప్రాయమైందే కానీ తప్పనిసరికాదు.

ఆదాయపు పన్ను చట్టము నందు సంబంధించిన లేక సూచింపబడిన కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ వర్సెస్ ఇక్బాల్ & కంపెనీ (1945) 13 I.T.R. 154 నందు సెక్షన్ 22(2) ఆదాయపు పన్ను చట్ట ప్రకారము [రిటర్ను 30 రోజులకన్నా తక్కువ కానీ వ్యవధి నందు సమర్పించవలసి ఉంటుంది] 30 రోజుల కన్నా తక్కువ సమయము అప్రమాణకమైనదిగా పేర్కొనబడింది , ఎందుకంటే స్పష్టంగా అది 30 రోజుల నోటీసుకాదు ; ఎందుకనగా ఆ నోటీసు పన్ను యొక్క అధికార పరిధిని నిర్ణయిస్తుంది , మరియు ఆ నోటీసు ఒక వ్యక్తి చెల్లించవలసిన పన్ను గురించిన బాధ్యతను సూచిస్తుంది మరియు ఈ నిబంధన తప్పనిసరియైనది. అదేవిధంగా అద్దె గురించిన చట్టానికి సంబంధించిన నియమాలు కూడా దీనికి వర్తించవు. థాంప్సన్ వర్సెస్ స్టింప్సన్ (1960) 3 All.E.R.500 కేసులో చట్ట ప్రకారము, కౌలు సమయము, వారానికి సంబంధించినదైతే , నాలుగు వారాలకు తక్కువ కాని సమయము , ఆ పరిసరాలను ఖాళీ చేయుటకు ఇవ్వవలసి ఉంటుంది , కానీ ఒక్క వారము సమయము మాత్రమే

ఇవ్వబడింది. ఇది కూడా అప్రమాణికమైన నోటీసుగా పేర్కొనబడింది. ఇచట నాలుగు వారాల సమయము కేటాయించుట అనునది ముందుగా విధించబడిన నియమానికి పూర్వము, వ్యాఖ్యానించుట జరిగిందని, మరియు అది స్పష్టమైన నాలుగు వారాల సమయంగా వివరించబడిందని, అందువలన ఈ విషయానికి ఒక ఖచ్చితత్వము చేకూరుతుందని వివరించబడింది. ఇతర వ్యాజ్యాలలో, పన్నుకు సంబంధించిన శాసనాలలో దీనిపై ఆధారము ఉంచబడింది. మునిసిపల్ కౌన్సిల్, కడప వర్సెస్ మద్రాస్ & సదరన్ మరాఠా రైల్వే లిమిటెడ్ (1929) I.L.R.52 Mad.779 బరో మునిసిపాలిటీ ఆఫ్ అమల్ నేర్ వర్సెస్ డి ప్రతాప్ స్పినింగ్, వీవింగ్ & మానుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, అమల్ నేర్ I.L.R. (1952) Bom.918 మరియు కాలు కరీం వర్సెస్ మునిసిపాలిటీ ఆఫ్ బ్రోచ్ (1927) I.L.R.51 Bom.764 నందు పన్ను విధింపు శాసనాలు ఖచ్చితంగా అర్ధము చేసుకొనాలని/అన్వయించుకోవాలని; చట్టబద్ధంగా పన్ను విధించుటకు ముందు ఆసరమైన నియమాలన్నిటినీ ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నాయి. ప్రతి వ్యాజ్యమునందు పదాలను, దానియొక్క సందర్భాన్ని అనుసరించిన భాషను, దాని యొక్క లక్ష్యాన్ని సాధించుటకు పరిగణించుటకు పరిశీలించాలని పేర్కొనబడింది. ఇంతకు ముందు చెప్పబడినట్లుగా, "ఒక మాసమునకు తక్కువ కాకుండా" అన్న పదాలు, మొదటి మరియు చివరి రోజును మినహాయిస్తూ, ఒక నెల సమయము స్పష్టంగా ఇవ్వాలనే అర్ధాన్ని అంతర్లీనంగా సూచిస్తుంది. ఆ భారము యొక్క అర్ధాన్ని అర్ధం చేసుకొనుటకు ఎలాంటి వివాదము లేదు మరియు థాంప్సన్ వర్సెస్ స్టింప్సన్ వ్యాజ్యము (1960) 3 All.E.R.500 నందు లార్స్ పార్కర్ చేసిన పరిశీలనలు ఇచట వర్తిస్తాయి. కానీ ఇచ్చుటి ప్రశ్న ఏమంటే, ఈ నియమం యొక్క అనుబంధములో, ఈ సందర్భములో ఉపయోగించిన పదాల ప్రత్యేకత ఏమిటి అన్నది పురపాలక సంఘమునకు గల పన్ను విధించే అధికారము, అభ్యంతరాలను కోరుతూ, నోటీసు ఇవ్వబడిన సమయముపై ఆధారపడదు. పన్ను విధించుట అన్నది శాసనము ద్వారా పొందిన అధికారము; అభ్యంతరాలను కోరుతూ నోటీసునందు ఇవ్వబడిన సమయం మరియు అట్టి ప్రకటన యొక్క ప్రచురణకు సంబంధించిన నియమము, అనుసరించవలసిన పద్ధతిని గూర్చి మాత్రమే. ఈ ప్రకటన యొక్క లక్ష్యము భవిష్యత్తులో పన్ను చెల్లింపుదారులకు తెలియచేయుట మరియి వారి అభ్యంతరములు కోరుతూ మాత్రమే. ఈ నియమము, తనంతట తానుగా "సహేతుక అమయం" అన్నదాన్ని సూచిస్తుంది. "సహేతుకమైన సమయం" మరియు ఒక మాసము కన్నా తక్కువ కాకుండా అన్న పదాలను కలిపి చదివినట్లయితే, అది సహేతుకమైన అమయాన్ని కేటాయించాలని స్పష్టపరుస్తుంది; మరియు అట్టి సమయం ఒక మాసం కన్నా తక్కువ కాని సమయాన్ని నిర్ణయించకూడదని, శాసనముచే మాత్రమే

అనుబంధించబడింది. ప్రస్తుత వ్యాజ్యము నందు ఒక్క రోజు తప్ప , మిగతా సమయము అంతయు నిశ్చయింప బడింది. మరియి ఇచ్చటి పరిస్థితుల దృష్ట్యా , అది సహేతుకమైనదిగా భావించాలి ; మరియు నియమము యొక్క తరువాయి భాగము, ఏదైతే సూచనప్రాయమైనదో, అది పాటించినట్లుగా భావించాలి.

CA నెం.499/501/58 అప్పీలునందు, అప్పీలుదారులు మోటారు వాహనాల వ్యాపారము మాత్రమే చేస్తున్నందున , మరియు వారు ఎలాంటి వృత్తిని కొనసాగించుట లేని చేత , వారిపై పన్ను విధించుట గూర్చిన చట్టబద్ధతపై అభ్యంతరము లేవనెత్తినాడు. ఈ ప్రశ్న ఇంతకుముందు ఏ దశలోనూ లేవనెత్తబడలేదు మరియు అప్పీలుదారు కేసునందు దీనికి సంబంధించిన ప్రకటన ఎక్కడా చేయబడలేదు. కావున ఇప్పుడు ఇలాంటి అంశము లేవనెత్తుటకు అనుమతింపబడదు. ఇదియే కాకుండా, సెక్షన్ 91 యొక్క నిర్వచనములో "వృత్తి" అను పదములో "వ్యాపారము" అన పదము కూడా కలసి ఉన్నందున ఈ వాదములో ఎట్టి అర్థము లేదు. మా యొక్క అభిప్రాయములో, ఆ విధంగా నిర్ణయం తీసుకొనుటలో , హైకోర్టు సరియైనది , కావున మూడు అప్పీళ్లు CA నెం. 499 నుండి 501/1958 ఖర్చులతో కొట్టివేస్తూ , ఒక విచారణకు సంబంధించి ఫీజును ఇవ్వవలసినదిగా ఆదేశించడమైనది.

ఇప్పుడు CA నెం.502/1958 గురించి , ఇది ఒక పవిత్రమైన ధర్మనిధి అని ; అది ఎలాంటి వృత్తిని చేపట్టలేదని ; అందువలన అది సెక్షన్ 91 లో నిర్వచింపబడిన "వృత్తి" అన్న పదము యొక్క పరిధిలోనికి రాదని ఆరోపించినారు. ప్రతివాది కూడా అదే వాదనాంశములో చేరినందున , ఆ వాదనాంశము ఈక్రింది విధంగా నిర్మిచబడింది.

"వాది పైన , ప్రతివాది తీసుకొన్న పన్ను విధింపు చర్య చట్ట వ్యతిరేకమైనదా మరియు అది జిల్లా పురపాలక సంఘ నియమాలను ఉల్లంఘిస్తున్నదా?

సెక్షన్ 91 యొక్క అమలుగురించి ఏ ప్రత్యేకమైన ముగింపు ఇవ్వనప్పటికీ ; దావా డిక్రీ చేయబడింది ; మరియు కార్యవర్తనముల యొక్క తరువాత దశలలో , ఈ ట్రస్ట్ ఏదైనా వృత్తిని సాధించిందా అన్న విషయం కూడా , అప్పీలు కోర్టు అయిన జిల్లా జడ్జిగారివద్ద కానీ మరియు హైకోర్టు నందు పరిశీలింపబడలేదు. ట్రస్ట్ యొక్క న్యాయవాది ఈ విషయాన్ని మాముందు ఉంచినాడు. ఇది సెక్షన్ 91

పరిధిలోనికి రాదన్నది అతని వాదన. మా అభిప్రాయమందు, ఈ విషయం నిర్ణయించాల్సి వుంది; కానీ జిల్లా న్యాయమూర్తి కానీ , హైకోర్టు కానీ ఎలాంటి నిష్కర్మ పరిశీలన చేయనందువలన , ఈ ప్రత్యేకమైన ప్రశ్నపై, తమవద్ద అందుబాటులో ఉన్న, భద్రపరుచబడిన దస్తావేజులు , ఇతర సంబంధిత పత్రాల ఆధారంగా ఈ అప్పీలును పునర్విచారణ జరిపి పరిష్కరింపవలసినదిగా సూచిస్తూ అప్పీలు హైకోర్టుకు త్రిప్పి పంపడమైనది. ఈ అప్పీలునందు ట్రస్టు తరపున చేసిన వాదనపైగాని మరిదేనిపైన నివేదించిన విషయం గురించి , ఈ తీర్పులో ఉటంకించిన విషయాన్ని , ఈ కేసుపై దాని యోగ్యతపై యొక్క అభిప్రాయమనుకోరాదు.

కావున అప్పీలు నెం.502/1958 అనుమతించి , దానిని హైకోర్టు యొక్క నిర్ణయము కొరకు త్రిప్పి పంపడమైనది. ఈ కోర్టు మరియు హై కోర్టు యొక్క ఖర్చులు , హైకోర్టు నందు అప్పీలులో చేయబడే తీర్పు పై ఆధారపడి/కట్టుబడి ఉంటాయి.

అప్పీలు నెం.499 నుండి 501 కొట్టివేయబడ్డాయి.

అప్పీలు నెం.502 అనుమతించబడి తిరిగి వెనుకకు పంపబడింది.